

# ప్రేమపక్షి

కోలా మోహనరావు

చలపతి నిటారుగా నిలుచుంటే అయిదడుగుల పది అంగుళాలు ఉంటాడు. వెయింగ్ మెషిన్ మీద ఎక్కితే ఆ తూనిక ముల్లు గుండెలు బద్దలవుతున్నట్టు విలవిలలాడి నూట తొంభయి పౌనుల మీద నిలుస్తుంది. ఇంత కండ కాయం ఉన్న వాడి మస్తిష్కం పని చెయ్యదు అనుకునే ప్రజలకు చలపతి ఒక సమస్య. మార్కులు కాలేజి రికార్డులు పేర్చక పోయినా అవి చాలా హుందాగా, గౌరవంగా ఉంటాయి. అటువంటి చలపతి ఉన్నట్టుండి ఓ ఆదివారం చేతిలో ఉన్న టెక్స్టు బుక్ విసిరి కొట్టి, "ఐ హేట్ దీస్ బుక్స్" అని గర్జించాడు.

ఈ వింత పరిణామానికి ముగ్గురు రూమ్ మేట్సు అయిన శేషగిరి, రామారావు, సన్యాసిరావు కళ్ళు బండి చక్రాల్లా తిప్పి నోళ్ళు వెళ్ళబెట్టి చూశారు.

"అలా చూస్తారేం దెయ్యాల్లాగా? ఐ సే ఎగెయిన్— ఐ హేట్ దీస్ బుక్స్" అని గర్జనతో బాటు కాళ్ళు కూడా బలిష్టంగా తాండవం చేశాయి.

ముందుగా తేరుకున్న శేషగిరి మందస్మితం ధరించి, "చలపతీ! ను వ్వింత కాలానికి ఒక్క సత్యాన్ని కనిపెట్టావు. అదే మాట నేను మూడు సంవత్సరాలనుండి చెబుతున్నాను ఎప్పుడూ పట్టించుకోకుండా అర్ధాంతరంగా నీ స్వంత ఆలోచన లాగ పుస్తకాలంటే ఇష్టం లేదని అనటం బాగా లేదు. పుస్తకాలు అంటే ఇష్టమనే మనిషి మనలో ఈ రూమ్‌లో ఎవరు లేరు! కిందటి నిమిషం వరకు నువ్వే" అని నిటారుగా నుంచున్న చలపతి ఛాతీ చూసి నీళ్ళు నమిలారు.

రామారావు ఇద్దరికీ మధ్యగా వచ్చి, "సమస్య పెద్దదే అయి ఉండాలి, బ్రదర్. లేకపోతే పరువు ప్రతిష్ఠలను పణంలో పెట్టుకున్న చలపతి ఇలా సింహనాదం చెయ్యడు. ఒరేయ్, చలపతీ! నీకు తోడుగా ముగ్గురం ఉన్నాం. సమస్యని మాటింగు పెట్టి నిన్ను ఒక దారిన పడేస్తాం. ఆలోచించు మరి" అన్నాడు.

చలపతి క్రుద్ధుడై చూసి, "ఇది నవ్వే విషయం కాదు. ఐ యామ్ డెడ్ సీరియస్" అన్నాడు.

అప్పుడు సన్యాసిరావు రంగంలో దూకి "అయితే ఇంకేం? నేను రంగంలో దూకే శాను. నీ కష్టాలు అన్నీ ఒక్క క్షణంలో దూరమైపోతాయి. ఏదీ— నీకు వచ్చిన కష్టాలు మొర పెట్టుకో" అని అభయ హస్తం చూపించాడు.

"ఇది గడ్డు సమస్య. మీ లాంటి పక్షులు తేల్చగల సమస్య కాదు."

ముగ్గురు రూమ్ మేట్స్ ఖిన్నులై ఒకరి నొకరు చూసుకుని, "చలపతీ! నువ్వు అలా తీసి పారవెయ్యటం బాగా లేదు. మనం మూడేళ్ళ నుండి ఒక గదిలో కాలం గడుపుతున్నాం. మన మైత్రికి కాలేజీ అంతా అసూయ పడింది కదా! అటువంటిది మమ్మల్ని ఎందుకూ పనికిరాని వాళ్ళుగా జమ కట్టటం బాగా లేదు" అన్నాడు శేషగిరి విచారంగా.

"ఇది మీకు మించిన సమస్యరా!"

"ఎటువంటిదయినా తీర్చే బాధ్యత మాది. భయపడకు. అలా కూర్చో. అసలు నువ్వు ఛాన్సు ఇవ్వటం దెక్కడ? ఈ రోజుల్లో బంధువుల కన్న స్నేహితులు మిన్న" అన్నాడు సన్యాసిరావు.

చలపతి కుర్చీలో కూర్చుని అందరి ముఖాల్లోకి చూశాడు. అందరి ముఖాలు ఆత్రంగా ఉన్నాయి. చలపతి— "ఇట్సాల్ రైట్. మళ్ళీ ఎప్పుడయినా ఆలోచించు కుందాం" అన్నాడు.

శేషగిరి తీవ్రంగా— "అందరికీ ఇప్పుడే చెబుతున్నాను. ఈ రోజు చలపతి మన స్నేహానికి ఉన్నటువంటి పవిత్ర బాంధవ్యాన్ని తెంచి పారేశాడు. మనం ఒకరికి ఒకరం ఈ రోజు నుండి ఏమీ కాము. నేను రూమ్ మార్చి వేస్తున్నాను" అని అనౌన్సు చేశాడు.

అందరు బిక్క ముఖాలు వేసి చలపతి

వెందుకు చాలా థాంక్స్. మీరు బి.ఎస్‌సి. ఏ సబ్జక్ట్సు తీసుకున్నారు?"

"కెమిస్ట్రీ మెయిన్."

"సింప్లీ మార్వెలస్. నాదీ అదే సబ్జక్టు."

"నిజం! అయితే, మీరు నాకు హెల్ప్ చెయ్యాలి. నేను స్టడీస్‌లో కొంచెం వీక్" అంది సౌదామిని బాధగా.

"మీకేం భయం లేదు" అన్నాడు చలపతి హుషారుగా.

"సరే, ఆదివారం ప్లానువేసుకుందాం. సెలవ్" అని సౌదామిని ఒయ్యారంగా వెళ్ళిపోయింది.

చలపతి నాట్యం చేస్తున్న ఆమె పాదు గా[illegible]డను చూస్తూ ఉండిపోయాడు. చలపతి ముఖంలో జ్యోతిర్లత దేదీప్యంగా ప్రకాశించింది.

"హా, బ్రదర్" అని సన్యాసిరావు చలపతి భుజం తట్టి మధుర భావనల నుండి మేల్కొలిపాడు.

"ఛీపో, పానకంలో పుడకలా నువ్వేమిటి?" అని చలపతి పురుగుని విదిల్చి నట్టు విదిల్చేశాడు.

"సారీ, నిన్నటిదాకా మా కాళ్ళు పట్టుకున్నావు. ఇప్పుడు పానకంలో పుడకనా" అని ఖిన్నుడై పోయాడు.

"వేయ్, సన్యాసీ, సమయా సమయా లుందిరా. దొరికిన ఈ ఒక్క మధుర క్షణం నాశనం చేశావు" అని ఉరిమాడు చలపతి.

వేరే టైములో అయితే సన్యాసిరావు ఆకాశం ఎత్తున ఎగిరేవాడు. కాని, చలపతి దగ్గర వివరాలు లాగవలసిన నిశ్చయం గుర్తుకువచ్చినట్టున్నాడు. తరవాత "ఇంతకీ ఆ అందాల భరిణ ఎవరు, బ్రదర్. నిన్ను వెతుక్కుంటూ మరీ వచ్చింది" అని అడిగాడు.

చలపతి ఛాతీ వల[illegible] రెండంగుళాలయింది.

"మా నాన్నగారి స్నేహితుడు కూతురులే. ఆదివారం భోజనానికి ఇన్వైట్ చేశారు. ఆ అమ్మాయికి స్టడీస్‌లో కొంచెం హెల్పు కూడా కావాలట" అన్నాడు ఆనందంగా.

"అన్ని దానాలు చచ్చు వెధవలకే వస్తాయి" అన్నాడు సన్యాసిరావు మాడి పోయిన ముఖంతో.

"వాట్!" అని చలపతి సన్యాసిరావు కాలరు పట్టుకుని అరంగుళాలు పైకి లేవదీశాడు.

"డామిట్, బుద్ధి ఉండాలి. అటువంటి అప్సరస నీకు తారస పడిందంటే మన్మథుడికి కూడా అసూయ కలుగుతుంది. నే నో లెక్కా" అన్నాడు కీచుగొంతుతో.

"దెన్, ఇట్సాల్ రైట్" అని భూమి మీద కా[illegible] ఈల వేసుకుంటూ కాలేజీ వైపు దా[illegible]శాడు.

చలపతి ప్రేమాయణం భోజనంతో ఆరంభమయి, రోజూ సౌదామిని ఇంటికి ట్యూషన్ చెప్పేదాకా వచ్చింది. చలపతికి ఇప్పుడు అక్షరాలు అజంతా కవ్వల్లా కనిపించటం లేదు కాని, కన్ను మూసినా, తెరిచినా సౌదామిని ప్రత్యక్షమవుతుంది. సౌదామిని చాలా నిర్మొహమాటం మనిషి. ఎప్పుడూ తన పట్ల ప్రేమ వ్యక్తం చెయ్యలేదు. చలపతికి ఆమె అభిప్రాయం ఏమిటో తెలుసుకోవాలనే ఆరాటం ఎక్కువయింది. ఒక రోజు ఐడియా తట్టింది.

"చూడు, సౌదామినీ, నేను మంచి క్లిష్ట పరిస్థితుల్లో పడిపోయాను. మా నాన్నగారు ఉత్తరాల మీద ఉత్తరాలు దంచేస్తున్నారు. పిల్లను చూశారట. పెళ్ళి వెంటనే చేస్తానని కంగారు పడుతున్నారు. నాకు అప్పుడే పెళ్ళి చేసుకోవాలని లేదు. ఆ తరం వాళ్ళు మన భావాలు అర్థం చేసుకోరు."

సౌదామిని చలపతి వంక ఆశ్చర్యంగా చూసింది. తరవాత "మీ రేమన్నారు" అని అడిగింది.

"నాకు అప్పుడే పెళ్ళిచేసుకోవాలని లేదు. నాకు నచ్చిన పిల్లనే చేసుకుంటాను అని వ్రాశాను."

సౌదామిని మౌనంగా ఉండిపోయింది. ఆమె ముఖంలో ఎటువంటి భావమూ లేదు.

చలపతి కంగారు పడ్డాడు. తనంటే సౌదామినికి ఎటువంటి అభిప్రాయమూ లేనట్టుంది—అని గుండె చెదిరిపోయింది.

"మీరే నా పరిస్థితిలో ఉంటే ఏం చేసేవారు?"

సౌదామిని మందస్మితం చేసి—"నేను మీ పరిస్థితిలో ఎలా ఉంటాను" అని అడిగింది.

"అంటే, మీ అభిప్రాయం?"

"చాలా సింపుల్. మొదట చదువు అయి, ఉద్యోగం వచ్చి, స్వతంత్రంగా భార్యను పోషించుకోగల శక్తి వచ్చేవరకు పెళ్ళి చేసుకోను అని నిర్భయంగా చెప్పేస్తాను. భార్యను తీసుకువెళ్ళి ఇంకొకళ్ళ దగ్గర బానిస బ్రతుకు బ్రతకటం నాకు ఇష్టం ఉండదు." అంది సీరియస్‌గా.

"వండర్‌ఫుల్. మీ అభిప్రాయం చాలా బాగుంది. అలాగే చేస్తాను" అని సౌదామిని వంక బెదురుగా చూస్తూ, "అప్పుడు నన్ను పెళ్ళిచేసుకుంటావా?" అని అడిగాడు.

సౌదామిని క్షణం నివ్వెరపోయి తరవాత కిసుక్కున నవ్వేసింది.

చలపతి ముఖం చిన్నబోయింది. "అయామ్ సారీ. మీకు ఇష్టమేమో అనుకున్నాను" అన్నాడు.

"ఓ మై డియర్ జీనియస్, మా నాన్నగారు మ ఇద్దరికీ పెళ్ళి చేయాలని అనుకున్నట్టు, ఉద్యోగం వచ్చే వరకు చెయ్యను అన్నట్టు మీకు తెలియదన్న మాట. ఐ కాంట్ బిలీవ్ ఇట్" అని నవ్వింది.

చలపతి అచ్చెరువొంది తరవాత సంబాళించుకుని, ఆనందంతో సౌదామిని రెండు చేతులు గట్టిగా పట్టుకున్నాడు.

సౌదామిని సిగ్గుతో తలవంచు కొని "ఎవరయినా చూస్తారు" అంది.

చలపతి వినే స్థితిలో లేడు. ✱


జనప్రియ పుస్తకమాలలో ఆరెకపూడి (కోడూరి) కౌసల్యాదేవి రచనలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| శిలలు-శిల్పాలు | .. 9.00 | శాంతినికేతన్ | .. 10.00 | శోభక్లైలు | .. 6.00 |
| పూజారిణి | .. 10.00 | చక్రనేమి | .. 10.00 | సుప్రభాతం | .. 6.00 |
| సూర్యముఖి | .. 7.50 | శంఖుతీర్థం | .. 10.00 | సంసారచక్రం | .. 6.00 |
| కల్పన | .. 6.00 | ధర్మచక్రం | .. 8.00 | కళ్యాణమందిర్ | .. 6.00 |
| కల్పవృక్షం | .. 6.00 | చక్రవాకం | .. 7.50 | పెళ్ళి ఎవరికి? | .. 6.00 |
| దిక్చక్రం | .. 6.00 | చక్రభ్రమణం | .. 6.00 | అనిర్వచనీయం | .. 6.00 |
| నందనవనం | .. 11.00 | ప్రేమనగర్ | .. 6.00 | లేయని శాపం | .. 6.00 |
| బృందావనం | .. 7.50 | భాగ్యచక్రం | .. 9.00 | | |
| దివ్యదీపావళి | .. 7.50 | బదనిక | .. 6.00 | | |

25 రూ॥లు పైబడి కొన్నవారికి పోస్టేజీ ఫ్రీ!

నవజ్యోతి పబ్లికేషన్స్ · ఏలూరురోడ్ · విజయవాడ-2